POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 2

వార్షిక చందా 300/-రూ॥

సంచిక 20

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

18 మే 2017, 21 షఅబాన్ 1438 హి.ఖ, 18 హిజ్రత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**నేను మీకు ఈ విషయములను తెలియజేయుచు నా ప్రచార బాధ్యతల నుండి తప్పుకొనుచున్నాను. అవి ఏమనగా, పాపము ఒక విషము లాంటిది. దానిని సేవించకుము. దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శించడం ఒక దుష్ట మరణం వంటిది. దాని నుండి నిన్ను నీవు రక్షించుకొనుము. దుఆ చేయుము, ఫలితముగా నీకు సహాయము చేకూరును. దుఆ చేయునప్పుడు ఎవరైతే దేవుడు సర్వశక్తివంతుడని, కేవలం అతను కల్పించిన మినహాయింపులు వీడి భావించడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మేము బాహ్యముగా బైఅత్ చేసినామని ఆనందించకుము. బాహ్యోమునకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. దేవుడు మీ హృదయాలను చూచును. దానికి అనుగుణముగానే మీతో ప్రవర్తించును. నేను మీకు ఈ విషయములను తెలియజేయుచు నా ప్రచార బాధ్యతల నుండి తప్పుకొనుచున్నాను. అవి ఏమనగా, పాపము ఒక విషము లాంటిది. దానిని సేవించకుము. దేవుని పట్ల అవిధేయతను ప్రదర్శించడం ఒక దుష్ట మరణం వంటిది. దాని నుండి నిన్ను నీవు రక్షించుకొనుము. దుఆ చేయుము, ఫలితముగా నీకు సహాయము చేకూరును. దుఆ చేయునప్పుడు ఎవరైతే దేవుడు సర్వశక్తివంతుడని, కేవలం అతను కల్పించిన మినహాయింపులు వీడి భావించడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి అబద్ధం, మోసమును విడనాడడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి కేవలం ప్రపంచ సాధనలోనే నిమగ్నమై యుండి, పరలోకము వైపు దృష్టి కేంద్రికరించడో అతడు కూడ నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నివ్వడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి పూర్తిగా అన్ని రకాల చెడుల నుండి, చెడు అలవాట్ల నుండి అనగా, మద్యం, జూదం, కొంటే చూపులను, నమ్మక ద్రోహం, లంచం, వివిధ రకాల దూషితమైన ఆలోచనల నుండి ప్రాయశ్చిత్తం చేసుకొనడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి ఐదు పర్యాయముల నమాజ్‌ను క్రమం తప్పకుండా నల్పుటకు ప్రయత్నించడో అతడు కూడ నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి దేవుని సన్నిధిలో అర్జించడో, విధేయతను ప్రదర్శిస్తూ దేవున్ని స్మరించుకొనడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి చెడు సహవాసములను దూరం చేసుకొనుటకు చెడు మిత్రులను వదులుకొనుటకు ప్రయత్నించడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి తన తల్లిదండ్రులను గౌరవించడో, పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశాలకు విరుద్ధము గాని వారి ఆదేశాలను పాటించకుండా అశ్రద్ధను కనబర్చుతూ వారికి సేవ చేయకుండ ఉండునో అతడు కూడ నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి తన భార్యతో మరియు వారి బంధువులతో సగౌరవముగా, మృధు స్వభావంతో మసలుకొనడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి తన పొరుగు వారి చిన్న చిన్న సంతోషాలను దూరం చేయునో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి ఇతరుల పొరపాటును క్షమించకుండా వారి పట్ల మూర్ఖముగా ప్రవర్తించునో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ భర్త తన భార్యను, ఏ భార్య తన భర్తను మోసగించునో వారు నా జమాఅత్‌లో లెక్కింపబడరు. ఏ వ్యక్తి బైఅత్ చేయు సమయంలో చేసిన ప్రతిజ్ఞను ఏ విధముగానైన భంగపర్చినను అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి నన్ను ఈ కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్ అని విశ్వసించడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి నా చట్టబద్ధమైన ఆదేశాలను అనుసరించుటకు సిద్ధముగా లేడో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఏ వ్యక్తి వ్యతిరేకుల సమూహంలో కూర్చొని వారి మాటలకు మంతనాలు కలుపునో అతడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ప్రతి వ్యభిచారి, మోసకారి, త్రాగుభోతు, హంతకుడు, దొంగ, జూదమాడు వాడు, తాంత్రికుడు, అపహరుడు, దౌర్జన్యుడు, కపటుడు, ఇతరులను ప్రలోభాలకు గురి చేయువాడు, వారి మిత్రులపై, సోదురులపై, సోదరీమణులపై నిందలు వేయువారు, తన పాపపు కర్మల నుండి బయటకు రాని వారు, చెడు సమావేశాలను వీడని వాడు నా జమాఅత్‌లో లెక్కింపబడడు. ఇవన్నియు వివిధ రకాల విషములు వీటిని సేవించి మీరు జీవించలేరు. అంధాకారము, ప్రకాశవంతమైన తేజస్సు ఒకే చోట ఉండలేవు. ప్రతి విషయమును సమస్యాత్మకంగా చూసేవారు నిష్కల్మషులు పొందు శుభములను పొందలేరు. తమ హృదయమును పరిశుద్ధ పరుచుకొను వారు, తమ హృదయాన్ని అన్ని రకాల మలినాల నుండి పరిశుభ్రము చేసుకొని, తమ ఆరాధ్యదైవంతో వినయపూర్వకమైన ఒప్పంధమును చేసుకొను వారు ఎంతటి అదృష్టవంతులు. ఎందుకనగా వారు ఎన్నటికి వృధా చేయబడరు. వారిని వారి ఆరాధ్య దైవం ఏనాడు అవమానపర్చడు. ఎందుకనగా వారు దైవానికి చెందినవారు, దైవం వారికి చెందిన వాడు. అన్ని రకాల కష్టాల నుండి అతడు వారిని రక్షించును. వారికి చెడు తలపెట్టాలని ప్రయత్నించు శత్రువు మూర్ఖుడు, ఎందుకనగా వారు దేవుని ఒడిలో ఉన్నారు. దేవుడు వారికి రక్షణ కవచంగా ఉన్నాడు. దేవున్ని ఎవరు విశ్వసించెదరు?. ఇలాంటి స్వభావం గలవారే దేవున్ని విశ్వసించెదరు. అదే విధముగా ఒక పాపత్మున్ని గూర్చి, చెడు స్వభావం గల వారిని గూర్చి, అల్లరి తత్వం గలవారిని గూర్చి ఆలోచించు వారు కూడ మూర్ఖులే. ఎందుకనగా అతడు నాశనమగును. దేవుడు ఈ భుమ్యాకాశములను సృష్టించిన నాటి నుండి నేటి వరకు ఏనాడు అతడు పుణ్యాత్ములను నాశనం చేయులేదు. పైగా వారి కోసం అతడు ఎన్నో ఘన కార్యములను చేసి చూపెను, నేడు కూడ చేసి చూపును. అతడు ఎంతో విధేయుడైనా దైవం, తన విధేయుల కోసం ఎన్నో అద్భుతాలను చేసి చూపినాడు. ప్రపంచము వారిని నాశనం చేయాలని చూస్తుంది. శత్రువులందరు వారిపై ఆగ్రహంను వ్యక్తం చేయుదురు. కాని అతని మిత్రులను అతడు అన్ని రకాల నష్ట ప్రాంతాల నుండి రక్షించును. అన్ని రంగాలలో వారికి విజయమును ప్రసాధించును. అట్టి దైవం తోడును వీడని వారు ఎంతటి అదృష్టవంతులు. మేము అతన్ని విశ్వసించాము. అతన్ని గుర్తించాము.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 18-20)**

## 123 వ జల్సా సాలానా ఖాదియాన్ 29, 30, 31 డిసెంబర్ 2017 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్.

సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 123 వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 29, 30, 31 డిసెంబర్ 2017 (శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన సమావేశములో పాల్గొనుటకు ప్రయత్నించవలెను, అల్లాహ్ తాలా మనందరికి ఈ ధర్మ సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించుగాక ! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయుము, జజాకుముల్లాహ్ . (నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ , ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

نحمدہ ونصلی علی رسولہ الکریم بسم اللہ الرحمن الرحیم وعلی عبدہ المسیح الموعود
لا الہ الا اللہ محمد رسول اللہ
**Wakalat-e-Mal** وکالت مال
Tahrik-e-jadid Anjuman Ahmadiyya تحریک جدید انجمن احمدیہ
(Ahmadiyya Muslim Jama'at India)
Qadian-143516, Distt: Gurdaspur, Punjab
(A Registered Religious and Charitable Society under Societies Registration Act. XXI, 1860)
Ph & Fax: 01872-224248 / Mob: 9417485742, 9988855477 / email ID: vmtjindia@gmail.com
Ref/حوالہ ________________ Date/تاریخ ________________

### వంద శాతం తహ్రీకె జదీద్ చందా వసూలు

తహ్రీకె జదీద్ ఆర్థిక సంవత్సరం నవంబర్ 1 నుండి మొదలై అక్టోబర్ 31తో ముగుస్తుందన్న విషయము జమాఅత్ సభ్యులకు తెలిసినదే. కనుక ప్రస్తుత సంవత్సరం ముగింపునకు కేవలం రెండున్నర నెలల వ్యవధి మాత్రమే మిగిలియున్నది. కాని గడిచిన నెలలను బట్టి వసూలు స్థితి చాలా మందగమనంతో కొనసాగుచున్నది. ఇది మనందరికి కలత కలిగించు విషయమే. అందుకే సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు ఈ క్రింది పదములలో వకాలతె మాల్ తహ్రీకె జదీద్ హృదయపూర్వకంగా పిలుపునిచ్చుచున్నది.

> "అల్లాహ్ తఆలాతో చేయబడిన వాగ్దానములు ప్రశ్నించబడునని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా వాటి గురించి ప్రశ్నించబడును. వాగ్దానము చేయని వ్యక్తి బలహీనుడు. అల్లాహ్ తఆలా అతన్ని అగౌరవముగా చూడును. కాని వాగ్దానము చేసి పూర్తి చేయని వ్యక్తి నేరస్తుడగును. అల్లాహ్ తఆలా అతన్ని శిక్షించును. కనుక ఈ వాగ్దానములు సాధారణ విషయము కాదు. మొదటి విచారమేమనగా ఇంత గొప్ప కార్యమునకు ఇంత సామాన్య త్యాగమా! ఇంత కంటే దుఃఖకర విషయమేమనగా వాగ్దానములు పూర్తి చేయు వైపు శ్రద్ధ తక్కువున్నది."
>
> (తహ్రీకె జదీద్ ఏక్ ఇలాహి తహ్రీక్ సంపుటి 3 పుట 150)
>
> ఇంకా ఇట్లనిరి.
>
> "అహ్మదియ్యత్‌ను మీరు నిజాయితితో స్వీకరించినచో ఓ పురుషులారా! తహ్రీకె జదీద్ ఉద్దేశములు, లక్ష్యములలో మీరు నాకు సహకరించగలరు. నేను చెప్పుచున్నదంతయు నా స్వార్థమునకు కాదని అల్లాహ్ తఆలా సాక్ష్యముగా యున్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు చెప్పుచున్నాను. మీరు ముందుకు రండి! తమ ప్రాణము, తమ ధనము అల్లాహ్ తఆలా అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు త్యాగము చేయుము."
>
> (కితాబ్ పాంచ్ హజార్ ముజాహిదీన్ పుట 8)

సమస్త గౌ॥ జిల్లా అమీర్లు, స్థానిక అమీర్లు, జమాఅత్ సదర్లు, జిల్లా, స్థానిక తహ్రీకె జదీద్ కార్యదర్శులతో చేయు మనవి ఏమనగా తమ తమ జమాఅత్ వినయులు తమ చందా వంద శాతం చెల్లించేటట్లు ఇప్పటి నుండే ప్రభావిత రూపంలో పిలుపునిచ్చుటకు ప్రయత్నించగలరు. తద్వారా భారత దేశ అహ్మదియ్య జమాఅత్ ఖిలాఫత్ ఆస్థానము నుండి లభించిన ప్రస్తుత సం॥ లక్ష్యమును చేరుకొని అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదించబడిన ప్రియమైన యజమాని దుఆల నుండి అధికాధిక భాగము పొందువారమగుదుము గాక! అల్లాహ్ ఇందుకు అనుగ్రహించుగాక!

అల్లాహ్ తఆలా మీ ప్రయత్నములను సఫలము చేయుగాక! సమస్త వినయులను తన అనంత శుభములు, కరుణ, అనుగ్రహములకు వారసులుగా చేయుగాక! ఆమీన్

ఇట్లు

*ఖుర్షీద్ అన్వర్*
*వకీలుల్ మాల్ తహ్రీకె జదీద్ - ఖాదియాన్*

نحمدہ ونصلی علی رسولہ الکریم بسم اللہ الرحمن الرحیم وعلی عبدہ المسیح الموعود
لا الہ الا اللہ محمد رسول اللہ
**Wakalat-e-Mal** وکالت مال
Tahrik-e-jadid Anjuman Ahmadiyya تحریک جدید انجمن احمدیہ
(Ahmadiyya Muslim Jama'at India)
Qadian-143516, Distt: Gurdaspur, Punjab
(A Registered Religious and Charitable Society under Societies Registration Act. XXI, 1860)
Ph & Fax: 01872-224248 / Mob: 9417485742, 9988855477 / email ID: vmtjindia@gmail.com
Ref/حوالہ ________________ Date/تاریخ ________________

### పవిత్ర రమజాన్ మాసములో వంద శాతం తహ్రీకె జదీద్ చందా చెల్లించిన వారికి ప్రియమైన యజమాని హృదయపూర్వ దుఆలు

దైవ మార్గములో ధనము ఖర్చు చేయుటకు పవిత్ర రమజాన్ మాసముతో విడదీయరాని సంబంధము యున్నట్లు హదీసులు, ప్రవక్త సల్లం సున్నత్‌తో నిరూపితమైనది. అందుకే తహ్రీకె జీదీద్ వ్యవస్థాపకులు కూడ పవిత్ర రమజాన్ మాసములో తహ్రీకె జదీద్ చందా వంద శాతం చెల్లించుటను ఎంతో అభినందించినారు. 29 రమజాన్ తేదీ కంటే ముందే తహ్రీకె జదీద్ చందా వంద శాతం చెల్లించిన అదృష్టవంతులైన వినయుల కొరకు ఆ తేదీన ప్రత్యేక దుఆ చేయు సాంప్రదాయమును ప్రారంభించినారు.

తహ్రీకె జదీద్ ఆరంభము నుండే మొదలైన జమాఅత్ ఈ సాంప్రదాయము ప్రకారము ఈ సంవత్సరం కూడ 29 రమాజానుల్ ముబారక్ కంటే ముందే వంద శాతం తహ్రీకె జదీద్ చందా చెల్లించిన జమాఅత్ వినయుల పట్టిక ప్రత్యేక దుఆ నిమిత్తం సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారికి పంపబడెను. దానిని చూచిన తరువాత హుజూర్ పుర్ నూర్ రమజానుల్ ముబారక్ చివరలో ఇచ్చిన దర్సుల్ ఖుర్ఆన్‌లో అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ నకు దుఆ పిలుపు ఇవ్వడంతో పాటు తమ ఉత్తరములో కూడ భారత సమస్త వినయుల కొరకు ఇట్లు దుఆ చేసిరి.

లండన్ - WTT - 5340/09-07-16

గౌ॥ వకీలుల్ మాల్ తహ్రీకె జదీద్ ఖాదియాన్

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహు.

"చందా తహ్రీకె జదీద్ వంద శాతం చెల్లించిన భారత వినయుల పట్టిక మీ తరపున అందినది. జజాకుముల్లాహ్. అల్లా తఆలా ఈ వినయులందరి గృహములను తన శుభములు, తన కరుణలతో పూరించుగాక! ధనము, కుటుంబములో అనంత శుభములు కలిగించుగాక! భవిష్యత్తులో కూడ గొప్ప త్యాగ ఆదర్శమూర్తులుగా నిలుపుగాక! అల్లాహ్ తఆలా మీరందరిని సన్మార్గముపై నిలుపుగాక! తమ ప్రియుల సామీప్యము నొసంగుగాక!"

ఇట్లు

ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్

చందా తహ్రీకె జదీద్ వంద శాతం చెల్లించిన అహ్మదియ్య జమాఅత్ భారత సమస్త వినయులను సయ్యద్నా హుజూరె అన్వర్ దులకు అర్హులుగా చేయుగాక! హుజూరె అన్వర్ ఈ దుఆలన్నిటిని అల్లాహ్ తఆలా ఆమోదించుగాక! భవిష్యత్తులో కూడ హుజూరె అన్వర్ ఆశయముల మేరకు త్యాగములు సమర్పించు అనుగ్రహమిచ్చుగాక! అల్లాహ్ తఆలా శుభములు, కరుణలు, అనుగ్రహములను ఆకర్షించువారిగా చేయుగాక! ఆమీన్

ఇట్లు

*ఖుర్షీద్ అన్వర్*
*వకీలుల్ మాల్ తహ్రీకె జదీద్ - ఖాదియాన్*

# జుమా ప్రసంగము

నేటి జుమా కోసం మరియు వారు తెల్పినట్లుగా రాబోవు జుమా కోసం ఏర్పాటు చేసినటు వంటి ఈ జుమా ప్రాంగణము విమానాశ్రయమునకు సమీపంలో ఉండడం మరియు విమానాల రాకపోకల వలన వాటి శబ్ధం అధికముగా వచ్చును. మధ్య మధ్యలో మనము ఊహించిన దానికి రెట్టింపు శబ్ధం కూడ రావచ్చును. ఆయా శబ్ధాలు వచ్చినను నా జుమా ప్రసంగం మీ వరకు వినిపించునట్లుగా మరియు పదాలు స్పష్టముగా అర్ధమవునట్లుగా నేను గట్టిగా ప్రసంగించెదను. ఒకవేళ ప్రస్థుతం ఉన్న అలకిడియే ఉన్నచో దీనిని మనము భరిస్తూ అధిగమించవచ్చును.

జమాఅత్ అహ్మదియ్య పనులు కొనసాగినట్లు మరొక సంస్థ పనులు కొనసాగవనునది కూడ ఖండించలేని సత్యమే. అలా అని ముందు నుండే ఎలాంటి ప్రణాళికలు రూపొందించు కోకూడదని దీని అర్థం కాదు. ఇలాంటి ఊహా గానాలు, అశ్రద్ధ, ప్రాముఖ్యతను గుర్తించక పోవడం వలనే బైఅతుస్సుబూ వద్ద కొనుగోలు చేసిన మరొక భవనము బైఅతుల్ ఆఫియత్ లో నేటి వరకు జుమా గాని మరే విధమైన కార్యక్రమము గాని నిర్వహించుటకు అనుమతి లభించలేదు.

మొత్తానికి నేటి ఖుత్బా కొరకు నేను మరొక అంశమును ఎంచుకొనియుంటిని. కాని స్వర్గీయులైన కొందరి అంత్యక్రియ ప్రార్థన చదవించవలసి యుండెను. వారి గురించి కొన్ని విషయములు తెలిసినవి. అందుకే వారి గురించే మాట్లాడాలని నేడు నేను ఆలోచించాను. వీరిలో ఒకరు అమరులు. ఒకరు మురబ్బి, మరొకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనవరాలు. వీరి కొన్ని సద్గుణములు జమాఅత్‌లోని ఒక శ్రేణి వారికి ఆదర్శముగా యున్నవి. మనలో అధికులకు ఆచరించనయోగ్యమైన, ఆదర్శవంతమైన అనేక విషయములు వీరిలో గలవు. అనేకులకు వీరిలో గుణపాఠములు గలవు. ఈ అమరుల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించే బదులు వివరంగా చెప్పాలని నేను భావించాను. నాకు తెలిపిన ప్రతి ఒక్కరి జీవిత చరిత్ర లేదా నాకు తెలిసిన ప్రకారము వీరు ఎలా యుండిరనగా مَّن قَضَىٰ نَحْبَهُ ( అల్ అహజాబ్: 24) ప్రకారము యుండిరి. వీరు తమ ప్రతిజ్ఞలను, ఉద్దేశములను, సంకల్పములను పూర్తి చేసే విధముగా యుండిరి. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిస్తూ తమ జీవితమును గడిపిరి. ఈ స్థితిలోనే వారు అల్లాహ్ తఆలా ఆస్థానమునకు చేరిరి.

అమరులైన మన సోదరులు ప్రొఫెసర్ డాక్టర్ అష్ఫాఖ్ అహ్మద్ గారు, వీరు గత శుక్రవారము అమరులైనారు. ప్రొఫెసర్ డా॥ రిటైర్డ్ అష్ఫాఖ్ అహ్మద్ గారు షేఖ్ సుల్తాన్ అహ్మద్ లాహోర్ గారి కుమారులు. వీరి వయసు 68 సం॥లు. గత శుక్రవారము జుమా ప్రార్థన కొరకు తమ కారులో బైతుత్తౌహీద్‌నకు బయలు దేరిరి. మార్గమధ్యలో ఒక మోటర్ సైకిల్‌పై వచ్చిన అహ్మదియ్య జమాఅత్ శత్రువు వారిపై కాల్పులు జరిపి వారిని అమరులు చేసెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

రెండవ కీర్తి శేషులు గౌ॥ ఎచ్. నాసిరుద్దీన్ ముబల్లిఘ్ ఇంచార్జి ఈస్ట్ గోదావరి, భారత్ గారి గురించి ప్రస్తావించవలసి యున్నది. 07 ఏప్రిల్ 2017 తేదీన గోదావరి నదిలో మునిగి 42 సం॥ల వయసులో మృతి చెందారు. انا للہ وانا الیہ راجعون సంఘటన జరిగిన రోజు సికింద్రబాద్ గౌ॥ అమీర్ గారు, మరికొందరు జమాఅత్ సభ్యులతో వంగలపూడి జమాఅత్‌లో ఫజర్ నమాజ్ తరువాత నదికి వెళ్లారు. ఈత మంచిగానే వచ్చును. అక్కడ కొందరు వ్యక్తులతో కలసి ఈత కొడుచుండగా ఒక్కసారిగా అదృశ్యమైనారు. మత్స్యకారుల సహాయంతో వెతకగా ఒక గంట తరువాత నది ఒడ్డున భౌతీకకాయం లభించినది. కీర్తి శేషుని తండ్రి ఏ. షాహుల్ హమీద్ తమ ప్రాంతము కావాశెరి (కేరళ) లో మొదటి అహ్మదీయులు. వారి ద్వారనే అక్కడ జమాఅత్ ఏర్పడినది. వారి తల్లి చేలకరలో ఆరంభ అహ్మదీయులలో ఒకరు. కీర్తి శేషులు 2000 సం॥లో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని ఖాదియాన్ నుండి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రములలోని వివిధ చోట్ల విజయవంతమైన ముబల్లిఘ్‌గా సేవలందించారు.

మూడవ జనాజ నమాజ్ మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి సతీమణి రాకుమారి అమ్తుల్ వహీద్ గారిది. వీరు 10 ఏప్రిల్ 2017 తేదీన రాత్రి 10 గం॥లకు 82 సం॥ల వయసులో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون.

వీరు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి చిన్న కూతురు. మా అత్తమ్మ (తండ్రి గారి సోదరి). హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనవరాలు. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలి ఖాన్ గారి (కుమార్తే కూతురు) మనవరాలు. బహిష్తి మఖ్బరహ్ రబ్వాలో వారిని సమాధి చేశారు.

## సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 14 ఏప్రిల్ 2017 (14 షహాదత్ 1396 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

జుమా ప్రసంగమునకు ముందు నేను తెలుపు విషయమేమనగా, ఇక్కడి జమాఅత్ వారు నేటి జుమా కోసం మరియు వారు తెల్పినట్లుగా రాబోవు జుమా కోసం ఏర్పాటు చేసినటు వంటి ఈ జుమా ప్రాంగణము విమానాశ్రయమునకు సమీపంలో ఉండడం మరియు విమానాల రాకపోకల వలన వాటి శబ్ధం అధికముగా వచ్చును. మధ్య మధ్యలో మనము ఊహించిన దానికి రెట్టింపు శబ్ధం కూడ రావచ్చును. ఆయా శబ్ధాలు వచ్చినను నా జుమా ప్రసంగం మీ వరకు వినిపించునట్లుగా మరియు పదాలు స్పష్టముగా అర్ధమవునట్లుగా నేను గట్టిగా ప్రసంగించెదను. ఒకవేళ ప్రస్థుతం ఉన్న అలకిడియే ఉన్నచో దీనిని మనము భరిస్తూ అధిగమించవచ్చును. ఈ అలకిడి కూడ గాలి వీచు దిశ ప్రకారం ఉ ఒడును. ఒకవేళ గాలి మనవైపు వీచినచో అలకిడి అధికముగా వచ్చును. వ్యతిరేక దిశలో పయణించినచో అలకిడి తీవ్రత చాలా తక్కువగా యుండునని ఇక్కడి కార్య నిర్వాహకులు తెల్పిరి. ఏది ఏమైనప్పటికి ప్రాంగణం తక్కువగా ఉండడం వలన మస్జిద్ బైఅతుస్సుబూ లో జుమా నిర్వహించడం కష్టతరంగా యుండెను. వీరి ప్రయత్నం మేరకు జమాఅత్‌కు తగిన మూల్యంతో మరొక చోట ప్రాంగణం గాని, ఖాళి ప్రదేశం గాని లభించలేదు అనేది వీరి వాధన. కాని నా అభిప్రాయము మేరకు సమయానికి ముందే వీరు ప్రయత్నించినచో తప్పకుండా మరొక చోట తగిన ప్రదేశం లభించేది. కాని మన వారికి ఉన్న అలవాటు ఏమనగా సమయం సమీపించిన తరుణంలోనే పని ప్రారంభించెదరు. పని పూర్తి అవుననే ఊహా గానాలలో ఉండెదరు. అల్లాహ్ కృపాను సారం కొన్ని పనులు అనుకోకుండా పూర్తి అవుతుంటాయి. జమాఅత్ అహ్మదియ్య పనులు కొనసాగినట్లు మరొక సంస్థ పనులు కొనసాగవనునది కూడ ఖండించలేని సత్యమే. అలా అని ముందు నుండే ఎలాంటి ప్రణాళికలు రూపొందించు కోకూడదని దీని అర్థం కాదు. ఇలాంటి ఊహా గానాలు, అశ్రద్ధ, ప్రాముఖ్యతను గుర్తించక పోవడం వలనే బైఅతుస్సుబూ వద్ద కొనుగోలు చేసిన మరొక భవనము బైఅతుల్ ఆఫియత్ లో నేటి వరకు జుమా గాని మరే విధమైన కార్యక్రమము గాని నిర్వహించుటకు అనుమతి లభించలేదు.

గత సంవత్సరము నేను జల్సాకు వచ్చినప్పుడు బైఅతుస్సుబూలో జుమా నమాజ్ చదువించాను. ప్రాంగణం చిన్నదిగా ఉండడం వలన మహిళలకు, చుట్టు ప్రక్కల గల జమాఅత్ సభ్యులకు బైఅతుస్సుబూలో జుమా నమాజ్ సల్పుటకు

అనుమతించకుండా మరొక చోటుకు అనుమతించిరి. ఆ సమయంలోనే ఇలాంటి సమస్యలు తలెత్త కుండా ఉండుటకు నేను బైతుల్ ఆఫియత్‌ను వినియోగించు కొవడం కోసం తగిన అనుమతులను తీసుకొగలరని ఇక్కడి కార్య నిర్వాహణ అధికారులకు సూచించడం జరిగినది. నా అభిప్రాయము ప్రకారం లేదా చివరికి వారి నివేధికల ప్రకారము బాధ్యతాయుతముగా పని చేసినచో నేడు ఇలాంటి సమస్యలు ఎదురయ్యేవి కావు. కాని వీరు ఈ మధ్యకాలం నుండి ప్రయత్నాలను ముమ్మరం చేసారు. కాని నేడు కౌన్సిల్ చిన్న చిన్న విషయాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. ఈ విషయాలను వారు ముందు నుండే పునపరిశీలించు కోవలసినది. వారి వద్దకు వెళ్ళగానే వీరికి అనుమతి నిచ్చుటకు కౌన్సిల్ వీరి ఆధీనంలో లేదు. భవనం కొనుగోలు చేసిన మరుసటి రోజు నుండే వీరు శ్రద్ధ చూపుతూ బాధ్యత యుతముగా పని చేసినచో, ఆ భవనమును వినియోగించుటకు కౌన్సిల్ సూచనల మేరకు తగిన మార్పులు చేసినచో నేడు సమస్య ఇంత తీవ్ర రూపం దాల్చేది కాదు. వారి దృష్టిలో ఈ ప్రాంతము చాలా పెద్దదిగా అనిపిస్తున్నది. క్రైస్తవ ధర్మ సెలవుల వల్ల జమాఅత్ సభ్యులు అధికముగా పాల్గొనడం వలన ఈ ప్రదేశం సరిపోవడం లేదని, ఈ కొరత బైతుల్ ఆఫియత్‌లో కూడ ఏర్పడేదని కాకాపోతే సాధారణ రోజులలో అచట సులువుగా జుమా నమాజ్‌లు సల్పవచ్చునని సమాధానం ఇస్తున్నారు. భవనం కొనుగోలు చేసి రెండు మూడు సంవత్సరాలు అవుచున్నది. కాని ఆ భవనపు వినియోగంలో నేటికి ఆటంకములు ఎదురవుచున్నవి. ఆ భవనమును కొనుగోలు చేసిన సమయంలో ప్రపంచ పరిస్థితులు కూడ కొంచం మేరుగు గానే యున్నవి. ముసల్మానుల నడవడిక కూడ చాలా వరకు సక్రమముగానే యుండెను. ఈ కారణం చేత త్వరగా అనుమతి లభించేది. మన కార్యక్రమములు కూడ ఆనాటి నుండే ప్రారంభించే వారము. కాని నేడు ముసల్మానుల నడవడిక వలన వారు తమ రక్షణకు పటిష్టమైన చర్యలను, జాగ్రతలను తీసుకొనుచున్నారు. అందువలనే సులువుగా అనుమతి లభించడం లేకపోవడంతో సమస్యలు ఎదురవుచున్నవి. బహుశా ఇక్కడి అమీర్ గారు, వారి కార్యవర్గము ఇది కారణం కాదు, తప్పకుండా పని జరుగుతుందని నమ్మకం చేకూర్చు సమాధానం ఇవ్వవచ్చును. ఏది ఏమైనప్పటికి వీరిది నిర్లక్ష్య ధోరణి, ప్రతి పనిని సాగదీస్తుంటారు. అందుకే నేడు మనము ఈ సమస్యలను ఎదుర్కొనుచున్నాము. అల్లాహ్ తాలా కార్య నిర్వాహకులు వివేకంను, అవగాహనను, ప్రసాదిస్తూ ఊహా లోకంలో నుండి బయటకు తీసుకవచ్చి వాస్తవమును అర్థం చేయించుతూ వీరిని బాధ్యతాయుతులుగా తీర్చిదిద్దుగాకా!. మీరు మీ కోసం పదవి దారులను ఎన్నుకున్నారు కావున వారు పనులు సాగాదీయకుండా ఉండుటకు, వారికి పనిలో నైపుణ్యం, నేర్పరితనం కలగాలని క్రమం తప్పకుండా దుఆ చేయ వలసిన బాధ్యత మీ అందరిపై గలదు.

మొత్తానికి కొన్ని నిమిషాలలోనే రెండు మూడూ విమానాలను ప్రయాణించడను మనము చూస్తున్నాము. ఈ శబ్ధంను భరించవలసి యుండును. రెండవ మార్గం ఏమిటనగా ఒక పరిమిత సంఖ్యనే జుమా నమాజ్ కోసం అనుమతించినచో చాలా బాగుండేది. మహిళలకు అనుమతించనిచో బాగుండేది. పాకిస్తాన్‌లో మరియు జమాఅత్‌కు వ్యతిరేకత అధికముగా ఉన్న ప్రాంతాలలో మస్జిద్‌లలో జమా నమాజ్ సల్పుటకు మహిళలకు అనుమతి నిచ్చేవారు కాదు. అందుకే వారు జుమా నమాజ్‌ను వివిధ ప్రాంతాలలో ఏకమై సల్పుతుంటారు. ఒకే ప్రాంతములో సల్పుటకు వెళ్ళేవారు కాదు. అల్ జజాయిర్‌లో కూడ చాలా కఠినమైన నిబంధనలు గలవు. అచట ఒక ప్రాంతములో గాని, ఒకరి గృహాలలో గాని ఏకమవుటకు కూడ అనుమతి లేదు. అక్కడ అత్యంత క్రూరమైన చట్టాలు గలవు. శత్రువుల భయం వలన కూడ ఈ విధముగా జాగ్రతలు తీసుకోవలసి వస్తుంది. కాని ఇక్కడ ధార్మిక స్వాతంత్రము గల దేశాలలో ఆంక్షలు విధిస్తున్నారంటే అది కేవలం ఇక్కడి వారి నిర్లక్ష్యము, వారు ఈ కార్యము యొక్క ప్రాముఖ్యత అర్థం చేసుకోక పోవడమే కారణం. మొత్తానికి రాబోవు జుమా కోసం అనగా మరుసటి జుమా కాదు, మరెప్పుడైన నా పర్యటణ ఉన్నచో అప్పటి వరకు ఇన్షా అల్లాహ్ బైతుల్ ఆఫియత్‌లో జుమా సల్పుటకు అనుమతి లభించుటకు అందరు దుఆ చేయగలరు. లేదా చివరికి వీరు అందరు సులువుగా ఏకమైపోవుటకు తగినంత ప్రాంతం గల ప్రదేశము లభించుటకైనా దుఆ చేయగలరు. ఈ కొరతను బైతుల్ ఆఫియత్‌లో కొంత కాలము వరకైన దూరం చేయవచ్చును. ఇన్షా అల్లాహ్ జమాఅత్ అభివృద్ధి చెందవలసి యున్నది. అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుచున్నది. కావున మనము ఏ ప్రాంతము తీసుకున్నను అది చాలకుండ పోవచ్చును. కాని ఒక ప్రాంతమును కొనుగోలు చేసి దానిని నిరుపయోగంగా వదిలివేసినచో అది ప్రాంతీయ కొరత అనబడదు, ఇది సరైన సమాధానం కాదు. వివేకం అంతకు మించి అస్సలు కాదు.

మొత్తానికి నేటి ఖుత్బా కొరకు నేను మరొక అంశమును ఎంచుకొనియుంటిని. కాని స్వర్గీయులైన కొందరి అంత్యక్రియ ప్రార్థన చదవించవలసి యుండెను. వారి గురించి కొన్ని విషయములు తెలిసినవి. అందుకే వారి గురించే మాట్లాడాలని నేడు నేను ఆలోచించాను. వీరిలో ఒకరు అమరులు. ఒకరు మురబ్బి, మరొకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనవరాలు. వీరి కొన్ని సద్గుణములు జమాఅత్‌లోని ఒక శ్రేణి వారికి ఆదర్శముగా యున్నవి. మనలో అధికులకు ఆచరించనయోగ్యమైన, ఆదర్శవంతమైన అనేక విషయములు వీరిలో గలవు. అనేకులకు వీరిలో గుణపాఠములు గలవు. ఈ అమరుల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించే బదులు వివరంగా చెప్పాలని నేను భావించాను. నాకు తెలిపిన ప్రతి ఒక్కరి జీవిత చరిత్ర లేదా నాకు తెలిసిన ప్రకారము వీరు ఎలా యుండిరనగా مَّنْ قَضٰى نَحْبَهٗ ( అల్ అహజాబ్: 24) ప్రకారము యుండిరి. వీరు తమ ప్రతిజ్ఞలను, ఉద్దేశములను, సంకల్పములను పూర్తి చేసే విధముగా యుండిరి. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత నిస్తూ తమ జీవితమును గడిపిరి. ఈ స్థితిలోనే వారు అల్లాహ్ తఆలా ఆస్థానమునకు చేరిరి.

వీరిలో మొదటి వారు, అమరులైన మన సోదరులు ప్రొఫెసర్ డాక్టర్ అష్ఫాఖ్ అహ్మద్ గారు, వీరు గత శుక్రవారము అమరులైనారు. ప్రొఫెసర్ డా॥ రిటైర్డ్ అష్ఫాఖ్ అహ్మద్ గారు షేఖ్ సుల్తాన్ అహ్మద్ లాహోర్ గారి కుమారులు. వీరి వయసు 68 సం॥లు. గత శుక్రవారము జుమా ప్రార్థన కొరకు తమ కారులో బైతుత్తౌహీద్‌నకు బయలు దేరిరి. మార్గమధ్యలో ఒక మోటర్ సైకిల్‌పై వచ్చిన అహ్మదియ్య జమాఅత్ శత్రువు వారిపై కాల్పులు జరిపి వారిని అమరులు చేసెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఈ దుర్ఘటన జరిగిన రోజు అమరులు తమ 12 సంవత్సరాల మనుమడు చి॥షా జీబ్ మరియు సబ్జ్ జారా వీధికి చెందిన మరొక అహ్మదియ్య మిత్రుడు జహీర్ అహ్మద్ గారితో కలసి తన కారులో జుమా ప్రార్థన కోసం మస్జిద్‌కు బయలు దేరినారు. అమరులే స్వయముగా కారును నడుపుచుండిరి. వారి మనుమడు ముందు ఉన్న ప్రక్క సీట్‌లోనే కూర్చొని యున్నాడు. మరొక మిత్రుడు వెనుక సీట్‌లో కూర్చొని యుండెను. సబ్జ్ జారా నుండి ముల్తాన్ మార్గము వరకు చేరుకోగా మార్గపు మరమతులు కొనసాగుచున్నందున ట్రాఫిక్ అధికముగా నిలిచి ఉండిపోయినది. వారి కారు ఆగడంతోనే హెల్మేట్ ధరించిన ఒక వ్యక్తి మోటర్ సైకిల్‌పై వచ్చి కారు నడుపుచున్న వ్యక్తి తలకు పిస్తోల్ పెట్టి కాల్చివేసి అక్కడి నుండి వెంటనే పారిపోయిరి. కాల్పుల వలన బుల్లేట్ రెండు వైపుల భయటకు వెళ్ళిది. ఆ సమయంలోనే వారు అక్కడిక్కడే మృతి చెందిరి. ఇతరులు ఇరువురు క్షేమంగానే యున్నారు. అల్లాహ్ కృప వలన వారికి ఏమి కాలేదు.

అమరుని కుటుంబములో వీరి తాత గౌ॥ షేఖ్ అబ్దుల్ ఖాదిర్ గారి ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లుధ్యానాలో పర్యటించిన కాలములో అహ్మదియ్యత్ వచ్చినది. వారి వంశస్థులు తూర్పు భారతదేశపు సింగురూర్ ప్రాంతానికి చెందినవారు. ఆ ప్రాంతములో ముందుగా పీర్ మీరా భక్ష్ అనే ఒక సజ్జనుడు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన పిదప అమరుని దాదా (తాత) గారిని కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని ప్రచారం చేసిరి. ఫలితముగా అమరుని తాత గారు కుటుంబసభ్యులందరితో కలసి అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. పాకిస్తాన్ ఏర్పడడానికి ముందే అమరుని తాత గారు పరమపదించిరి. పాకిస్తాన్ ఏర్పడిన తరువాత అమరుని దాది (తాతమ్మ) కుటుంబ బాధ్యత తీసుకొని పూర్తి కుటుంబసభ్యులతో కలసి పాకిస్తాన్‌లోని లాహోర్‌కు వలస వెళ్ళిరి. కొంత కాలం క్యాంప్‌లో ఉండి ఆ తరువాత సంత్ నగర్ లాహోర్‌లో నివాసం ఏర్పర్చుకొనిరి. అక్కడే 1949లో ఈ అమరులు జన్మించిరి. కొన్ని సంవత్సరాల తరువాత మరల వారు రబ్వాకు తమ నివాసంను మార్చిరి. రబ్వాలోనే అమరుని ప్రాథమిక విద్య పూర్తి గావించబడినది. 10 వతరగతి ఉత్తీర్ణులైన తరువాత లాహోర్‌లోని వెటర్నరి కాలేజీలో ప్రవేశం పొందిరి. ఈ కారణం చేత మరల వీరి కుటుంబము లాహోర్‌కు తమ నివాసం మర్చినది. వెటర్నరిలో ఎం.ఎస్.సి పూర్తి చేసిన తరువాత ఆ కాలేజిలోనే లెక్చరర్‌గా నియమితులైరి. ఆ తరువాత ప్రొఫెసర్ స్థాయి వరకు పధోన్నతి పొందిరి. అమరుని తండ్రి గౌ॥ షేక్ సుల్తాన్ అహ్మద్ గారు పంజాబ్ పోలీస్‌లో సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలిస్‌గా ఉద్యోగం చేసేవారు. ఆ తరువాత ఎఫ్.ఎస్.ఎఫ్ పోలిస్ శాఖ ఏర్పడిన తరువాత ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిరి. అల్లాహ్ తఆలా కృపానుసారము అమరులు వసియ్యత్ వ్యవస్థలో కూడ చేరిరి. ఖిలాఫత్ పట్ల అత్యంత ప్రేమపూర్వక సంబంధము కలిగి యుండిరి. తహజ్జుద్ నమాజ్ చదివేవారు, అతిథులకు మర్యాదలు చేసేవారు, ప్రజా సేవ చేసేవారు, పదవిదారుల పట్ల విధేయులు, వినమ్రత

పూర్వక వ్యక్తులు. జమాఅత్ సేవలో సదా ముందుండేవారు. చాలా గొప్ప సత్ప్రవర్తనలు కలిగియుండిరి. ఇస్లాం ప్రచారము చేయుటకు అత్యుత్సాహము కలిగియుండేవారు. అందరితో కలిసిమెలిసి యుండడం వలన తమ విద్యార్థులు, తోటి ప్రొఫెసర్లలో చాలా మెప్పు పొందియుండిరి. తమ తోటి ప్రొఫెసర్లను భోజనముకై ఇంటికి ఆహ్వానించేవారు. తద్వారా చాలా ప్రభావిత రూపంలో జమాఅత్ పరిచయం చేసేవారు. కనుక కొన్ని సందర్భాలలో వారికి బెదిరింపులు కూడ వచ్చేవి. అయినను ఎన్నడు వారు వాటిని లెక్క చేయలేదు. ఇది సాధారణ విషయమని అనేవారు. బాల్యము నుండే వారిలో జమాఅత్ సేవాభావము అధికముగా యుండెను. జమాఅత్ స్థాయిలో, ఉపశాఖల స్థాయిలో వివిధ శాఖలలో సేవ చేశారు. సబ్జజార్‌లో నివసించుచున్నందున ఆ ప్రాంత సదర్, నాయిబ్ జయీమె ఆలా స్థాయిలో ఉత్తమ రీతిలో సేవ చేయు అనుగ్రహము పొందారు. ఈ సంవత్సరం వారు దావతె ఇలల్లాహ్ కార్యదర్శిగా అమారత్ అల్లామా ఇక్బాల్ టౌన్ లాహొూర్‌లో నియమించబడిరి. ఎంతో ఉత్తమ రీతిలో దావతె ఇలల్లాహ్ కార్యక్రమమును ప్రారంభించిరి. ప్రణాళికలు రచించిరి. వారి శ్రీమతికి మోకాళ్ళ నొప్పులు ఉండేవి. చాలా కాలం వరకు అనారోగ్యముగా ఉన్నారు. ఎంతో ఆనందముతో, ఓర్పుతో అమరులు వారికి కూడ సేవలు చేసిరి. గత సంవత్సరము డిసెంబర్‌లో వారి శ్రీమతి పరలోకమునకు పయణించిరి. వారికి సంతానం లేదు. అందుకే ఒక కుమారుడిని దత్తత తీసుకొని పెంచుకొనిరి. వారికి ఇరువురి కుమారులు. వారిలో ఒకరి పేరు షఅజీబ్, మరొకరి పేరు షఅజీల్. ఈ పిల్లలు కూడా వారితో పాటే లాహొూర్‌లో ఉండేవారు. వారిలో ఒకరు అమరునితో పాటు జుమా నమాజ్‌కు కారులో వెళ్ళుచుండిరి. బర్మింఘమ్‌లో గల అమరుని సోదరుడు ఒకరు ఇల్యాస్ గారు ఇట్లు వ్రాసిరి: ఎంతో ధయాగుణం కల్గినటు వంటి సోదరుడు. తోబుట్టువులను సోదరునిగా కాకుండా తండ్రి వలే చూసుకునే వారు. మాపట్ల ఎంతో శ్రద్ధను కనబర్చేవారు. సాధారణ నమాజ్, అనువాదపు నమాజ్, పవిత్ర ఖుర్ఆన్‌ను మేము వారి వద్దనే నేర్చుకున్నాము. పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులతో కలిసి మా విద్యావిధానం గూర్చి తెలుసుకునే వారు. జమాఅత్ కార్యక్రమాలలో మమ్ము సిద్ధం చేసుకొని తమ వెంట తీసుకొని వెళ్లేవారు. విజ్ఞాన పరమైన పోటిలలో పాల్గొనుటకు మమ్ము సిద్ధం చేసేవారు. మా విద్యలో కూడ మాకు సరైన మార్గదర్శకం చూపేవారు. సాముహిక నమాజ్‌లు సల్పడం కోసం తమ వెంట మమ్ము తీసుక వెళ్ళేవారు. ( అన్నలు తమ తమ్ములను, తల్లి దండ్రులు తమ పిల్లల పట్ల ఈ విధమైన శ్రద్ధను కనబర్చినచో మన మస్జిద్‌లు ఎల్లవేళ నిండి యుండును. ) అదే విధముగా జమాఅత్ డ్యూటిలకు అందరి కన్న ముందే తీసుకవెళ్ళే వాడు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహ్మహుల్లాహ్ హయాంలో వారొక స్వప్నము చూసిరి. వారి సోదరుని కథనము ప్రకారము ఆ స్వప్నము ఇలా ఉండెను. మా వీధిలో గల ఒక అహ్మదియేతరుల మస్జిద్‌లో ఇట్లు ప్రకటన అగుచున్నది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె పరమపదించారు. ఇంటి లెటర్ బాక్స్‌లో ఒక చిన్న కత్తి పడియున్నది.ఆ సమయంలో వారు లెటర్ బాక్స్‌లో కత్తి పడి యుండుటను జమాఅత్ త్యాగాలను కోరుకుంటున్నదని, అదే విధముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె మరణ వార్త ప్రకటణ జరుగుటను వారి కాలంలో జమాఅత్ ఎంతగా అభివృద్ధి చెందుననగా అన్ని చోట్ల వారి మరణ వార్త ప్రకటణల ద్వారా వెలువడునని భావంను అర్థం చేసుకొనిరి. అందుకే వారి దృష్టిలో ఎమ్.టి.ఏ. ద్వారా ప్రకటన ప్రసారం కావడంతో ఈ స్వప్నము పూర్తయినది. కత్తి చూడడం వారి అమరత్వానికి సూచిక అని వారి సోదరుడు అర్థం చేసుకొనెను. వాస్తవానికి వారి సోదరుని స్వప్పమునకు ఇదే సరైన అర్థం. అది కూడా పూర్తి అయినది. మా సోదరుడు మా కంటే ముందుకు వెళ్లిపోయాడు. కుటుంబమునకు పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. కుటుంబములో మొదటి అమరుడై మా అందరి కొరకు ఆదర్శముగా నిలిచారు. అల్లాహ్ ఆఆలా వారి స్థాయిని పెంచుగాక! వారికి ఆరుగురు సోదరులు, ఒక సోదరి యుండగా అందరు విదేశాల్లోనే యుంటున్నారు.

రెండవ కీర్తి శేషులు గౌ॥ ఎచ్. నాసిరుద్దీన్ ముబల్లిఘ్ ఇంచార్జి ఈస్ట్ గోదావరి, భారత్ గారి గురించి ప్రస్తావించవలసి యున్నది. 07 ఏప్రిల్ 2017 తేదీన గోదావరి నదిలో మునిగి 42 సం॥ల వయసులో మృతి చెందారు. اناللهواناالیہراجعون సంఘటన జరిగిన రోజు సికింద్రబాద్ గౌ॥ అమీర్ గారు, మరికొందరు జమాఅత్ సభ్యులతో వంగలపూడి జమాఅత్‌లో ఫజర్ నమాజ్ తరువాత నదికి వెళ్లారు. ఈత మంచిగానే వచ్చును. అక్కడ కొందరు వ్యక్తులతో కలసి ఈత కొడుచుండగా ఒక్కసారిగా అదృశ్యమైనారు. మత్స్యకారుల సహాయంతో వెతకగా ఒక గంట తరువాత నది ఒడ్డున భౌతీకకాయం లభించినది. కీర్తి శేషుని తండ్రి ఏ. షాహుల్ హమీద్ తమ ప్రాంతము కావాశెరి (కేరళ) లో మొదటి అహ్మదీయులు. వారి ద్వారనే అక్కడ జమాఅత్ ఏర్పడినది. వారి తల్లి చేలకరలో ఆరంభ అహ్మదీయులలో ఒకరు. కీర్తి శేషులు 2000 సం॥లో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని ఖాదియాన్ నుండి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రములలోని వివిధ చోట్ల విజయవంతమైన ముబల్లిఘ్‌గా సేవలందించారు. చింతకుంట వంటి పెద్ద జమాఅత్‌లో కూడ వారికి సేవలందించు భాగ్యము లభించినది. వారు ఎంతో వివేకముతో నడుచుకొనుచు తమ ఆధీనంలో ఉన్న జమాఅత్‌లకు క్రమ శిక్షణ ఇచ్చేవారు. మృతి చెందిన సమయంలో తూర్పు గోదావరి జిల్లా ముబల్లిఘ్ ఇంచార్జిగా నియమించబడిరి. వారి సతీమణి ఇట్లు తెలిపారు. ఎన్నో సార్లు కేవలం జమాఅత్ సెంటర్ మాత్రమే యున్న ప్రాంతాలలో కూడ వుండవలసి వచ్చినది. అక్కడే భార్యాపిల్లలతో కలిసి నమాజ్ చేసి, దర్స్ ఇచ్చేవారు. ఈ పరంపర మరణించుటకు ఒక రోజు ముందు వరకు కూడ కొనసాగినది.

మురబ్బీలు, ముబల్లిఘ్‌లకు ఇందులో గుణపాఠము గలదు. జమాఅత్ సభ్యుల గృహములు దూరమున్నందున ఎవరు రాకున్నా తమ కుటుంబీకులతో కలిసి నమాజ్ బా జమాఅత్ చదవవలెను.

వారి శ్రీమతి మరల ఇట్లు తెలిపిరి: వారు కామారెడ్డిలో యున్నప్పుడు అక్కడ లీఫ్‌లెట్స్ పంచిపెట్టగా వారికి తీవ్ర వ్యతిరేకత ఎదురైనది. వ్యతిరేకులు ఘోరంగా కొట్టినారు. కాని అల్లాహ్ తఆలా దయతో మాత్రమే వారు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయమై వారి శ్రీమతి " మనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత ఎదురగుచున్నది. ఇక్కడి పరిస్థితులు చాలా ప్రమాదకరంగా యున్నందున కేరళకు బదిలి కావాలని దరఖాస్తు పెట్టుకొనుమని" నేను వారికి సలహ ఇవ్వగా, "సరే, శత్రుత్వమును చూపి నేను కేంద్రమునకు వ్రాసినచో వారు బదిలి కూడ చేయవచ్చును. కాని ఇక్కడ నివసించుచున్న అహ్మదీయులను ఎక్కడికి తబాదలా చేద్దాము. శత్రుత్వము అలాగే యుండును. కనుక వ్యతిరేకతకు భయపడి వెళ్లిపోవడం సరికాదు. కావున మనము మన అంకిత ప్రతిజ్ఞను పూర్తి చేయవలెను. మనము జీవితమును త్యాగము చేసి వచ్చాము. మనమిక్కడే యుందాము, యుండవలెను. ఒక వేళ అమరత్వము లభించినచో అంత కంటే గొప్ప భాగ్యము ఇంకేమున్నది. అందుకే మనమిక్కడే యుందాము అని" వారు సమాదానం ఇచ్చిరి.

వారి నిరాడంబరతను గూర్చి వారి సతీమణి ఇట్లు తెలిపిరి. ఎలాంటి ఫర్నీచర్ ఎన్నడు కొనుగోలు చేయలేదు. ఇంట్లో స్వంత ఫర్నీచర్ ఏమియును లేకుండెను. వారు సదా ఇట్లనేవారు. "మనము జీవితమును అంకితం చేశాము. జమాఅత్ ఆదేశించిన ప్రాంతమునకు మనము వెంటనే పోవలెను. కనుక ఫర్నీచర్ గాని, గృహొపకరణాలు గాని మన తక్షణ బదిలికి ఎలాంటి ఆటంకము కలిగించ కూడదు. జమాఅత్ మనకిచ్చిన వసతులతోనే మనము సరిదిద్దుకోవలెను." ఒక జీవిత సమర్పితుని కొరకు ఇది కూడ ఒక ఆదర్శమే.

గత సంవత్సరం అమలాపురంనకు బదిలి అయ్యెను. అక్కడి పిల్లలకు పవిత్ర ఖుర్ఆన్ నేర్పించు విషయములో ఎంతగా శ్రద్ధను పాటించే వారనగా ప్రతి రోజు ఒక కిలోమిటర్ నడుస్తూ, అప్పుడప్పుడు సైకిల్ మీద వెళ్ళుచూ పవిత్ర ఖుర్ఆన్ నేర్పించి వచ్చేవారు. ముబల్లిఘీన్లకు, మురబ్బీలకు ఇది ఒక ఉదాహరణే.

మరల వారి సతీమణి ఇట్లు తెలిపారు. "వారు అతిథులకు చాలా మర్యాదలు చేసేవారు. పిల్లలు సెలవులు తీసుకున్నప్పుడు లేదా పాఠశాలకు సెలవులు ప్రకటించిన సమయమున నేను పిల్లలతో కేరళకు వెళ్ళినప్పుడు ఇంటికి అతిథులకు ఎలాంటి

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఇబ్బంది తలెత్తకుండా చూసుకునే వారు. స్వయముగా భోజనము సిద్ధము చేసి అతిథులకు వడ్డించేవారు. ఇంతకు ముందు ప్రస్తావించినట్లు అమరత్వము గురించి వీరిలో చాలా కోరిక యుండెను. వారిట్లు తెలిపారు. నేను పదే పదే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హును, మా కీ॥శే॥ తండ్రిని స్వప్నములో చూశాను. నా తండ్రి నా వైపు సంజ్ఞ చేయుచు నన్ను పిలుస్తున్నారు. ఒక రకంగా ఈ విధముగా కూడ వారు అమరత్వమును పొందారు. ధార్మిక సేవలో నిమగ్నమై యుండగా, అక్కడే ధార్మిక పర్యటనలోనే మృతి చెందారు. ఇది కూడ ఒక రకమైన అమరత్వమే. చాలా దుఆలు చేసేవారు. అందరితో కలిసి మెలసి యుండే వారు. ప్రచార మైదానములో నిర్భయులుగా యుండిరి. చాలా సార్లు వ్యతిరేకులు వారిని బంధించి కొట్టారు. మౌల్వీలు వారిని భయంకరంగా కొట్టిన విషయమును నేను కూడ ఒక నా ఖుత్బాలలో లేదా సంఘటనలు వినిపించే జల్సా ఉపన్యాసములో వినిపించాను. వీరి తల్లి చాలా పెద్ద వయస్కురాలు. భార్య, ఇద్దరు పిల్లలను వెనుక విడిచిపెట్టారు. వీరికి ఇద్దరు పెద్ద సోదరులు గలరు. ఒకరు సులేమాన్ గారు అమీర్ జిల్లా పాల్ఘాట్, కేరళ. మరొకరు ఎచ్. శంషోద్దీన్ నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్‌లోని మలయాళం సెక్షన్‌లో సేలవందించు అనుగ్రహము పొందుచున్నారు.

వీరితో పాటు సేవలందించు అనుగ్రహము పొందిన ముబల్లిఘ్ నవీదుల్ ఫతహ్ షాహిద్ గారిట్లు వ్రాసిరి. మౌలానా ఎచ్.నాసిరుద్దీన్ గారు అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కొరకు ఎల్లవేళల అన్ని రకాల సేవలందించుటకు సిద్ధముగా యుండేవారు. చాలా ప్రేమించే వ్యక్తి. విద్యా బోధన ప్రకారము ఆచరించే వారు. క్రమం తప్పకుండా తహజ్జుద్ సల్పేవారు. ప్రతి రోజు నిర్విరామంగా బోధించేవారు, సంస్కరణ చేపట్టేవారు. కార్యాలయ అనివార్య పనుల కొరకు ప్రతి రోజు సమయము కేటాయించేవారు. పెద్దలను గౌరవించుట వారిలో గల ప్రత్యేక లక్షణము. చిన్నారులను కూడ ఎంతో అప్యాయంగా పలకరించేవారు. వ్యతిరేకులను లెక్క చేయకుండా నిర్భయంగా ప్రతి రోజు (ప్రచారానికి) బయటికి వెళ్లేవారు. కనుక వారికి తెలిసిన అహ్మదియేతరుల సంఖ్య కూడ ఎక్కువగానే యుండెను. ఎందుకనగా వారిని కూడ చాలా ప్రేమపూర్వకంగా పలుకరించే వారు. అందరు మెచ్చిన మనిషి. వారి నుదుట చిరాకును, కోపమును గాని ఎన్నడు చూడలేదు. తమ వెంట గల ముఅల్లిమీన్లతో కూడ మంచిగా వ్యవహరించే వారు. వారి అవసరాలను సదా గుర్తించే వారు. అందరితో ఎంతగా ప్రేమపూర్వకంగా యుండేవారనగా వారిని కలిసిన ప్రతి ఒక్కరు వారికి అంకితమయ్యే వారు. క్రమం తప్పకుండా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించేవారు. ఇందుకు వారు ప్రత్యేకంగా సమయమును కేటాయించే వారు. ఇది కూడ ప్రతి ముబల్లిఘ్, మురబ్బి కొరకు ఒక ముఖ్యమైన గుణపాఠము. పవిత్ర ఖుర్‌ఆన్ పఠనమును ఎన్నడు విస్మరించేవారు కాదు. ప్రతి రోజు క్రమం తప్పకుండా దినచర్య వ్రాసేవారు. ఖిలాఫత్ ద్వారా తెలిపిన ప్రతి విషయమును శ్రద్ధగా వినేవారు. ఖుత్బాలను ఎల్లప్పుడు శ్రద్ధగా వినేవారు. వినడమే కాక ఆచరించుటకు పూర్తిగా ప్రయత్నించేవారు. ఎలాంటి సాకులు వెతకకుండా ప్రతి విషయమును ఆచరించుటకు ప్రయత్నించేవారు. జీవితాంకితులకు ఇది కూడ ఒక ముఖ్యమైన విషయము.

ఖిలాఫత్‌ను చాలా గౌరవించేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఎంతగానో ప్రేమించే వారు. ఇవన్ని వారి ఉనికిలో చాలా స్పష్టమైన లక్షణాలుగా కనిపించేవి. వ్యతిరేకులు వీరిని కామారెడ్డిలో గల బిలాల్ మస్జిద్‌కు తీసుకెళ్ళి చాలా భయంకరముగా కొట్టినను, వారు ఎంతో సహనంను పాటించుతూ ఆ బాధలను అనుభవించిరి. కాని ఏ మాత్రం వెనుకడుగు వేయలేదు. పోలీసుల సహాయంతో వారిని వ్యతిరేకుల నుండి విడిపించి హాస్పటల్‌కు తరలించిరి. వారిని పరామర్శించుటకు నేను వారి వద్దకు వెళ్ళి చూడగా వారి శరీరమంతయు గాయాలతో, పట్టీలతో నిండియుండెను. అయినా కూడా వారి ముఖంలో ఎలాంటి చింతన లేకుండెను. పైగా వారి ముఖంలో ఆధ్యాత్మిక వెలుగు కనిపించుచుండెను. ఎంతో ఉత్సాహంగా కనిపించిరి. అంతేగాకా పూర్తి ఘటనను స్వయముగా వారే మాకు ఈ విధముగా వినిపించిరి. వ్యతిరేకులు మిర్జా గులాం అహ్మద్ తనకు తాను ఏమని ప్రకటన చేసుకున్నాడు?. అని నన్ను ప్రశ్నించగా, అనుసరణతో కూడిన ప్రవక్తుత్వం అని నేను సమాధానం ఇవ్వగా వారు నన్ను మరల కొట్టేవారు. వారు కొట్టి కొట్టి అలసిపోయినప్పుడు ఈ అనుసరణతో కూడిన ప్రవక్తుత్వం అనగా ఏమిటి? అని మరల ప్రశ్నించేవారు. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమలో లీనమై వారిని అనుసరించగా లభించు ప్రవక్తుత్వంనే అనుసరణతో కూడిన ప్రవక్తుత్వం అని నేను సమాధానం ఇవ్వగా వారు మరల నన్ను కొట్టేవారు. మొత్తానికి ధార్మిక సేవ చేయుచుండగా దెబ్బలు తినే అవకాశం కూడ లభించినదని వారు ఎంతో కృతజ్ఞతతో ఆ సంఘటనను వినిపించే వారు. మరల ముబల్లిఘ్ గారు ఇట్లు తెల్పిరి: వారు బదిలిపై వెళుచుండగా నాకు ఇట్లు సలహా ఇచ్చిరి, ఇక్కడ చాలా వ్యతిరేకత గలదు. కావున ఈ ప్రాంతములో ఎంతో వివేకముతో ప్రచారం చేయుటకు కృషి చేయవలెను. అక్కడ చాలా వరకు ప్రచారమునకు అనుకూల పరిస్థితులు గలవు. అక్కడ ఏ విధమైన వ్యతిరేకత గలదు, అక్కడ ఏ విధముగా ప్రచారం చేయవలెను?. అనే విషయాలను కూడ వారు నాకు నేర్పించిరి. అంతేగాకా నీ తదుపరి వచ్చే వారికి కూడ నీవు ధైర్యాన్ని నింపుచూ, వారిలో గల భయమును పారద్రోలుమని, అహ్మదియ్య సందేశం చేరవేయదలచినచో ఎంతో ధైర్యంతో ముందుకు సాగవలెనని వారు నాకు సూచించిరి. అదే విధముగా ఒక ముఅల్లిమ్ వజీర్ గారిట్లనిరి. ఎంతో ఉద్వేగభరితంగా తహజ్జుద్, నమాజులు చదువడంను, ప్రతి రోజు పవిత్ర ఖుర్‌ఆన్ పఠించడంను నేను వారిని ఎల్లప్పుడు చూశాను. ఎంతో ఆప్యాయంగా పలకరించుటను, ఆధరించుటను, ఖిలాఫత్ పట్ల ప్రత్యేక ప్రేమను కలిగి యుండడంను కూడ చూశాను. సామూహికముగా నమాజ్‌ను క్రమం తప్పకుండా చదివేవారు. అతిథి మర్యాదలు చేసేవారు, నిరాడంబరత కలిగి, వృథా ఖర్చులతో దూరముండేవారు.

వారింకా ఇలా వ్రాశారు. వారికి పుస్తక పఠన ఆసక్తి యుండెను. ఏ ప్రశ్న అడిగినా ఎంతో ఉత్తమ రీతిలో సమాధానమిచ్చే వారు. ఏ కార్యక్రమము జరిగినా లేదా ఏదేని సమూహంలో కూర్చున్నా, ప్రత్యేకించి ప్రయాణములో ఖుద్దామ్‌తో ఉన్నప్పుడు తరచుగా జమాఅత్ ప్రస్థావన చేయుచు విశ్వాసపూరిత సంఘటనలను వినిపించేవారు. ప్రతి ఒక్కరితో మర్యాద పూర్వకముగా కలిసేవారు. అందుకే ప్రతి ఒక్కరు వారితో స్నేహం చేయుటకు ఇష్టపడేవారు. మరల వారిట్లు తెల్పిరి: కామరెడ్డిలో జమాఅత్ లెటరేచర్స్ పంచిపెట్టగా వ్యతిరేకులు వారిని కొట్టుటకు ఒక పథకంను రచించి సమయం కోసం ఎదురు చూడసాగిరి. ఫిబ్రవరి 20 వ తేదిన జల్సా ముస్లేహ్ మౌవూద్ దినోత్సవం రోజున వారు ముందుగానే నమాజ్ సెంటర్‌కు చేరుకొనిరి. ఆ రోజు 100 మందితో కూడిన అహ్మదియేతురులు వారిని అన్వేషించ సాగిరి. వీరు ముందుగానే మస్జిద్‌కు చేరుకున్నందున వ్యతిరేకులకు కనిపించలేదు.

Fazal Homeo Clinic
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ . لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ . ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ .

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

అందుకు వ్యతిరేకులు మన మరొక మౌల్వీ గారైన ముహమ్మద్ ఉమర్ గారు శ్రీమతితో మరియు ఇద్దరు పిల్లలతో కలసి జల్సాలో పాల్గొనుటకు నమాజ్ సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో వారిని అడ్డుకొని మౌల్వీ ఎచ్. నాసిరొద్దిన్ మాకు లొంగిపోనంత వరకు మేము వీరిని విడిచిపెట్టమని వారిని తమ ఆధినంలోకి తీసుకొనిరి. ఈ విషయం తెలుసుకున్న మౌల్వీ గారు వెంటనే వారి వద్దకు చేరి నేనే ఎచ్. నాసిరొద్దిన్‌ను అని తెలుపుకొనగా వెంటనే మౌల్వీ ఉమర్ గారి కుటుంబమును విడిచిపెట్టి నాసిరొద్దిన్ గారిని కొట్టుకుంటు వారి మస్జిద్‌కు తీసుకవెళ్ళిరి. చివరికి పోలీసుల సహాయంతో వారిని విడిపించిరి. వద్దకు అల్లాహ్ తఆలా వారి స్థాయిని పెంచుగాక!.

మూడవ జనాజ నమాజ్ మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారి సతీమణి రాకుమారి అమ్తుల్ వహీద్ గారిది. వీరు 10 ఏప్రిల్ 2017 తేదీన రాత్రి 10 గం౹౹లకు 82 సం౹౹ల వయసులో మృతి చెందిరి. اناللهوانااليهراجعون.

వీరు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి చిన్న కూతురు. మా అత్తమ్మ (తండ్రి గారి సోదరి). హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనవరాలు. హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలి ఖాన్ గారి (కుమార్తె కూతురు) మనవరాలు. బహిష్తి మఖ్బరహ్ రబ్వాలో వారిని సమాధి చేశారు. రెండు సార్లు వీరు చాలా భయంకరమైన వ్యాధికి గురైనారు. కాని ఎంతో సహనంతో వారు ఆ వ్యాధిని భరించిరి. వారికి వైద్య సేవలందించిన డాక్టర్ గారు గౌ౹౹ నూరి గారు వారిని గూర్చి ఈ విధముగా వ్రాసిరి. గత రెండు దశాబ్దాలుగా నేను వారికి వైద్యం చేయుచున్నాను. వారు ఎంతో పుణ్యులకు ఒక ఉదాహరణగా నిలిచిరి. వ్యాధి వలన కల్గే బాధను వారు ఎంతో సహనంతో, ఓర్పుతో భరించినారు. క్యాన్సర్ వ్యాధికి వారు గురైనారు. చివరి సమయంలో ఆ బాధ వర్ణణాతీతముగా మారినది. ఈ వ్యాధి శారీరకముగా, మేధస్సు పరముగా రెండు రకాలుగా చాలా భయంకరమైనది. వైద్యం కూడ చాలా బాధతో కూడినది. అయినా కూడ వారు అల్లాహ్ తాలా అనుగ్రహించిన శక్తి సామార్థ్యములతో సహనంతో రోజు వారి కార్యక్రమములో వ్యాధి ప్రభావంను కనిపించకుండా కార్యకలాపాలు నిర్వహించేవారు. ఎంతో ధైర్యంతో వారు ఆ వ్యాధిని ఎదురించిరి. వారు చిరునవ్వు చిందిస్తూ, నిర్భయముగా అన్ని రకాల పనులు చేసుకునే వారు. ఎల్లప్పుడు దైవా ప్రీతిని ఆకాంక్షించేవారు. వారు తమ జీవితపు చివరి క్షణం వరకు కుటుంబ బాధ్యతలను నెరవేర్చిరి. అంతేగాకా వారి శ్రీవారికి కూడ తగిన సేవలు చేసేవారు. వారి వైవాహిక జీవితం ఎంతో ఆదర్శవంతమైనది. వారు స్వయముగా అనారోగ్యముతో ఉన్నా కూడ వారి శ్రీవారికి అనగా రాకుమారులు మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారికి ఎంజుయో ఫిలాసిటి సర్జరి చేసిన సమయంలో వారు తమ ఆనారోగ్యమును మరచిపోయి వారి శ్రీవారికి సేవలు చేసిరి. వారి పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపిరి.

అతిథి మర్యాధలు వారి సుగుణాలలో ప్రత్యేకమైనది. ఏ సమయంలో అతిథులు వచ్చినా కూడ వారికి ఆతిథ్యం అందిచేవారు. బందువేతరులు కూడ వారి గృహమునకు వచ్చేవారు. ప్రత్యేకించి జల్సా రోజులలో, షూరా సమావేశాలలో అధికముగా వచ్చేవారు. వారందరికి ఆతిథ్య మర్యాధలు చేసేవారు. ఆనారోగ్యమునకు గురి అయిన తరువాత కూడ వారు లండన్‌కు రెండుసార్లు వచ్చిరి. నన్ను కూడ కలిసిరి. ఖిలాఫత్ తరువాత మొదటి సారిగా 2005లో వారు నన్ను ఖాదియాన్‌లో కలుసుకొనిరి. ఖిలాఫత్ పట్ల వారికి ఎంతో ప్రగాఢమైన విశ్వాసం ఉండేది. బందుత్వంలో, వయస్సులో పెద్దవారైనను ఎంతో మర్యాద పూర్వకముగా కలుసేవారు. మా తల్లి గారు, వీరు వదినా, ఆడపడుచులు. కాని వయస్సు రీత్య వీరు మిర్జా షరీఫ్ అహ్మద్ గారి చిన్న కుమార్తె. మా పెద్ద సోదరి వీరు బహుశా ఒకే వయస్సుకు చెందినవారు.అందుకే మా తల్లి గారు వారిని ఆడపచుగా కాకుండ తన కుతురు వలే సంరక్షణ చేపట్టినది. వీరు కూడ మా తల్లి గారిని వదినలా కాకుండా ఎంతో గౌరవంగా చూసుకునేవారు. అంతేగాకా మా తల్లి గారిని కుటుంబ పెద్దగా ఎంతో మర్యాదగా చూసుకునే వారు.

వీరి వివాహం డిసెంబర్ 26, 1955లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) చేయించిరి. ఆ సమయంలో రెండవ ఖలీఫా గారు తన కుమార్తె రాకుమారి అమతుల్ మతీన్ గారి వివాహం హజ్రత్ సయ్యద్ మీర్ మహమూద్ అహ్మద్ గారితో చేసిరి. అదే విధముగా చౌధ్రి జఫరుల్ హఖ్ గారి కుమార్తె వివాహం కూడ ఏజాజుల్ హఖ్ గారితో జరిగినది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (ర) డిసెంబర్ 26 నాటి జల్సాకు పూర్వమే ఇట్లు తెల్పిరి: ప్రారంభోత్సవ కార్యక్రమము మరియు దుఆల కన్న ముందే నేను కొన్ని నిఖాల ప్రకటన చేయుదును. మరల వారిట్లు తెల్పిరి: సాధారణముగా వివాహ ప్రకటణలు జల్సా తరువాత 29వ తేదిన ప్రకటించడం జరుగుతుంది. కాని ఈ నిఖాల ప్రకటణలో కొన్ని రాయితీలు గలవు. అవి ఏమిటనగా ముందుగా నా కుమార్తె అమతుల్ మతీన్ గారి వివాహం సయ్యద్ మీర్ మహమూద్ అహ్మద్ (తండ్రి) మీర్ ఇస్‌హాఖ్ అహ్మద్ గారితో నిశ్చయించడమైనది. అదే విధముగా చౌధ్రి ముహమ్మద్ జఫరుల్లా ఖాన్ గారి కుమార్తె వివాహం కూడ గలదు, మూడవ వివాహం హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి కుమార్తె అమతుల్ మతీన్ గారి వివాహం మిర్జా అజీజ్ అహ్మద్ గారి కుమారుడు మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారితో నిశ్చయించడమైనది. మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు జీవిత సమర్పితులు కూడా. ప్రస్తుతం వీరు విద్యనభ్యసించు చున్నారు.ఆ తరువాత జమాఅత్ సేవకై ముందుకు వచ్చెదరు. ఆ తరువాత హుజూర్ గారు అల్లాహ్ తాలా ఈ నిఖాలన్నింటిలో ధార్మిక పరంగా, ప్రాపంచిక పరంగా శుభములను కల్గింప జేయుగాకా!, రాబోవు తరాల వారికి పటిష్ట పునాది ఈ నిఖాల ద్వారనే వేయును గాకా! (ఆమీన్) అని దుఆలు చేసిరి.

(సేకరణ : ఖుత్బాతే మహమూద్ సంపుటి 3, పుట 672,675,676)

అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో వారికి ఆరుగురు కుమారులను అనుగ్రహించెను. వారిలో నలుగురు జీవిత సమర్పితులు. ఇద్దరు డాక్టర్లు. వారు ఫజలే ఉమర్ హాస్పటల్‌లో సేవలందించు చున్నారు. ఒకరు పి.ఎచ్.డి డాక్టర్ వీరు విద్యా శాఖలో పని చేయుచున్నారు. మరొకరు న్యాయవాది. వీరు సదర్ అంజుమన్ అహ్మదియ్యలో న్యాయ శాఖ పరమైన కార్య నిర్వాహణ కమిటిలో సేవలందించుచున్నారు.

శ్రీ౹౹శే౹౹ రాకుమారి అమతుల్ వహీద్ భేగం గారు సుమారు 29 సం౹౹లు లజ్నా ఇమా అల్లాహ్ ద్వారా జమాఅత్‌నకు సేవలందించారు. వీరు సెక్రటరి కార్మిక, వ్యాపార శాఖలుగా, ఉప అధ్యక్షురాలిగా, సేవలందించిరి. వీరు కార్మిక, వ్యాపార శాఖలకు సెక్రటరిగా నియమితులైనప్పుడు వీరి స్వభావ రీత్య పేద మహిళ ద్వారా కుట్టు మరియు అల్లికల పనులు చేయించేవారు. ఫలితముగా ఆ పేద మహిళలకు దినసరి కూలి లభించగా, ప్రదర్శనలో రబ్వాకు చెందిన మహిళ శాఖయే ప్రథమ స్థానమును కైవసం చేసుకునేది. ఫలితముగా వస్తువుల విక్రయం ద్వారా వారి శాఖకు అధిక రాబడి చేకూరేది. వారి పై అధికారులతో వారితో ఏ బంధుత్వం ఉన్నా కూడ, ఎలాంటి వయస్సుకు చెందిన వారైనా కూడ వారిని ఎంతగానో అనుసరించే వారు. నా శ్రీమతి నాతో ఇట్లు తెల్పిరి: నేను సదర్ లజ్నా ఇమాఅల్లాహ్ రబ్వాగా ఉండగా వారు కార్మిక వ్యాపార శాఖలకు సెక్రటరిగా మరియు ఉప అధ్యక్షురాలిగా ఉండేవారు. ఆ సమయంలో ఎంతో సంతోషంతో, ఎంతో వినయంతో, ఎంతో విధేయతతో సేవలందించేవారు. వారికి అప్పగించిన ప్రతి కార్యము ఎంతో బాధ్యతతో నెరవేర్చేవారు.

వారి భర్త గౌ౹౹ మిర్జా ఖుర్షీద్ అహ్మద్ గారు ఇట్లు వ్రాసిరి: జీవిత సమర్పితుని భార్యగా వారు తమ బాధ్యతలను నెరవేర్చిరి. నా నుండి ఏనాడు ఎలాంటి కోరికలు కోరలేదు. పిల్లల సంరక్షణ విషయంలో చాలా శ్రద్ధ చూపేవారు. వారి సంరక్షణ ఫలితముగానే అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నలుగురు కుమారులు కూడ జీవిత అంకితము కోసం సంసిద్ధులైనారు. తమ పిల్లలతో పాటు తమ ఇంట్లో






EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 18 MAY 2017 Issue No. 20

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

పనిచేసే వారి పిల్లలను కూడ శిక్షణ నిచ్చేవారు. ఒకవేళ ఎవరికైనా పవిత్ర ఖుర్ఆన్ చదవడం రానిచో వారికి చదవడం నేర్పించేవారు. తమ పిల్లలతో పాటు సేవకుల పిల్లలకు కూడ ఖుర్ఆన్ పాఠాలు నేర్పించేవారు. ఎంతో మంది పిల్లలకు వారు వారి వయస్సుకు అనుగుణముగా ముందుగా ఖుర్ఆన్‌ను సాధారణముగా, ఆ తరువాత అనువాదంతో చదవడం నేర్పించిరి.

మరల వారిట్లు వ్రాసిరి: క్రీ॥శే॥ గారు కాలేజి చదువులు చదుచున్న సమయంలో ఒక స్వప్నంను చూసిరి. అందులో వారి మామ మాలేరుకోట్లకు చెందిన మియాఀ అబ్దుర్రహ్మాన్ గారు ఎంతో అందమైన, మేరుపులతో కూడిన బంగారు ఆభరణాలను మరొక మహిళ ద్వారా వారికి పంపిస్తూ 65, 82 అని పలికిరి. ఆ మహిళ ఆ ఆభరణాలను ఇస్తూ 65, 82 అని పలుకగా 65, 82 ఆ అని ఆశ్చర్యముతో చూడగా మరల ఆ మహిళ 65, 82 అని తెలుపెను. ఆ సమయంలో నాకు 65, 82 నుండి గూర్చి అర్థమైనది. 65 అనగా రెండవ ఖలీఫాగారు 1965లో పరమపదించిరి. మూడవ ఖలీఫాగారు 1982లో పరమ పదించిరి.

వారి కుమారుడు చిరంజీవి అదీల్ గారిట్లు వ్రాసిరి. జల్సా సాలాన సమయంలో మా గృహములో 100కు పైగా అతిథులు ఉండేవారు. వారందరికి ఎంతో ఉత్సాహాముగా అతిథి మర్యాదలు చేసేవారు. నాలుగవ ఖలీఫా గారు హిజ్రత్ చేసినప్పుడు ఆ సమయంలో వారి కోసం టీ, మరియు ఇతర ఏర్పాటు చేసిరి. అంతేగాకా వారికి నచ్చిన, వారు మెచ్చిన వంటకాలు స్వయముగా చేసి వారికి పంపించేవారు. ఆ విధానమునే వారు నాలుగవ ఖలీఫా గారితో అనుసరించిరి. అదే విధముగా నేటి వరకు నాతో కూడ అనుసరించిరి. వారు నాకు కూడ ఒక ప్రత్యేకమైన హల్వాను తయారు చేసి నాకు పంపేవారు. ఎంతగానో గౌరవించేవారు, అభిమానించేవారు. వారి తల్లిగారికి చాలా సేవలు చేసిరి. వారి అత్త మామలకు కూడ సేవలు చేసిరి. వారి ఆడపడుచులను స్వంత కూతుళ్ళ వలే చూసుకొనిరి. పవిత్ర ఖుర్ఆన్ పరాయణం, నమాజ్‌లు సల్పడం క్రమం తప్పకుండా చేసేవారు. వారి సంతానానికి కూడ అలవాటు చేసిరి. పిల్లలను మస్జిద్‌కు పంపేవారు, ఫజర్ తరువాత ఖుర్ఆన్ పఠణం కోసం కూర్చోబెట్టేవారు. పఠణం చేయమని ఆదేశించేవారు. పేదవారి పట్ల చాలా ఆఫ్యాయతను చూపేవారు. సేవకుల పట్ల కూడ శ్రద్ధ చూపేవారు. ఒకే గృహముతో ఉండడం వలన నిర్మోహ మాటముగా ఉండేవారు. వారి కుమారుడు ఒకరు ఇట్లు వ్రాసిరి. ఖిలాఫత్ తరువాత వారు ఇట్లనేవారు, ఖిలాఫత్‌కు పూర్వము నేను కొన్ని పనులను ఖలీఫాకు ఇష్టం లేకున్నా కూడ చేయించితిని, నేడు ఆ పనులను ఎవరు చేసి పెట్టెదరని వాపోయేవారు. ఇవి వ్యవసాయమునకు సంబంధించిన కొన్ని పనులు. మొత్తానికి వారికి నేను నమ్మకాన్ని కుదుర్చాను. ఈ విషయంలో మీరు ఎలాంటి చింతనకు గురి కావలసిన అవసరం లేదు. ఆ తరువాత ఏనాడు వారు నానుండి ఎలాంటి కోరికలను కోరలేదు. నేను తెల్పిన విధముగానే వారు నడుచుకునేవారు. తృప్తి చెందేవారు.

వారి ఒక ఆడపడచు, వరసకు నాకు కూడ వదిన అవుతుంది. వారిట్లు వ్రాసిరి. వారితో మా అనుబంధము తల్లి కూతుళ్ళ వలే యుండేది. మా తల్లి గారి మరణం తరువాత వారే మమ్ములను చేరదీసిరి. మా వివాహాలకు దుస్తువులు, ఆభరణాలు, కట్న కానులను కూడ ఒక తల్లి తమ కూతుళ్ళకు చేసినట్లు స్వయముగా వారే ఏర్పాటు చేసిరి. వివాహం నుండి గత పండగ వరకు మాకు ప్రతి సంవత్సరము పండుగ కానుకలు ఇచ్చేవారు. ఎంతో మంది ఆనాథలను వారు తమ గృహములో పెంచి పోషించిరి, వారికి ధార్మిక, ప్రాపంచిక విద్యా బుద్ధులు నేర్పించిరి. వారుఉ పెంచి పోషించిన ఒక సేవకురాలి కుమార్తే ఇట్లు వ్రాసిరి. నా వివాహ సమయంలో వారు తమ ఆడపడుచులందరికి ఒకవేళ మీరు ఈమే వివాహానికి హాజరు కానిచో మీ కుమారుల, కుమార్తేల వివాహానికి నేను కూడ రాను అని సందేశమును పంపిరి. ఈ విధముగా పేద వారిని కూడ వారు అక్కున చేర్చుకునేవారు. వారి చిన్న ఆడపడుచు ఇట్లు వ్రాసిరి: ఒకసారి నేను వారిని మీరు ఎన్ని సంవత్సరాల వయస్సు నుండి నమాజ్ తహజ్జుద్ చదువేవారని ప్రశ్నించగా, సమాధానం ఇవ్వకుండా ఉండుటకు ప్రయత్నించిరి. కాని నేను పదే పదే ప్రశ్నించిగా 12 సంవత్సరాల వయస్సు నుండి క్రమం తప్పకుండా తహజ్జుద్ సల్పుచున్నానని సమాధానం ఇచ్చిరి. అదే విధముగా ఎంతో మంది పేద పిల్లల చదువు, పెళ్ళి ఖర్చులను కూడ వారు స్వయముగా భరించిరి. అప్పుడప్పుడు లజ్నా ఇమాఅల్లాహ్ బడ్జెట్ నుండి కూడ కొంత ధనంను వ్యయం చేయించే వారు. కొందరి పేద పిల్లల ముఖంలో పెళ్ళి కల కనిపించేది. కాని వారిని గూర్చి ఎవరు పట్టించుకునేవారు కాదు. పేదలకు వారి గృహము నుండే భోజనం పంపేవారు. ఖిలాఫత్ పట్ల వారికి గల అభిమానంను గూర్చి వారిమేన అల్లుడు ఇట్లు వ్రాసిరి. ఒకసారి తేనేతో నిండిన ఒక సిసాను చూసాను. దానిని ఇవ్వమని అడుగగా, దీనిని ఖలీఫా గారు పంపించినారు. కావున నేను దీనిని ఇవ్వలేను. అంతగా కావలసినచో ఇలాంటి సీసా మరొకటి కలదు దానిని మీరు తీసుకొనుమని సమాధానం ఇచ్చిరి.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి ఆరుగురు కోడళ్ళు. ప్రతి ఒక్కరితో వారు చాలా ఉత్తమముగా వ్యవహరించిరి. అందరిని తమ కూతుళ్ళ వలే చూసుకోసాగిరి. వారి చిన్న కోడళు ఇక్కడ లండన్‌కు చెందిన డాక్టర్ హామిదుల్లాహ్ గారి కుమార్తే. డాక్టర్ గారి భార్య ఆనారోగ్యముగా ఉండడం వలన డాక్టర్ గారు వారిని కూతురు అతియాను లండన్ రమ్మని కోరగా నిచ్చింతగా వెళ్ళవచ్చునని వారు అనుమతి నిచ్చి పంపిరి.వారు ఆనారోగ్యముతో ఉన్నా కూడ నీవు వెళ్ళి మీ అమ్మకు సేవ చేసుకొమ్మని అనుమతి నిచ్చిరి. పిల్లలను ఇక్కడే వదిలి వెళ్ళుము. నేను వారిని చూసుకొందునని కూడ ధైర్యమునిచ్చిరి. అధికమైన బాధ ఉన్నప్పటికి వారు ఎంతో సహనంతో తమ పనులన్ని చేసుకునే వారు.

మా చిన్న చెల్లెలు ఇలా వ్రాసిరి. సేవకులతో ఎంతో ఆప్యాయతో పనులు చేయుంచుకునే వారు. ప్రదర్శన సమయంలో ఏదేని నష్టము వాటిల్లినచో ఎలాంటి కఠినత్వంను ప్రదర్శించేవారు కాదు. ఎంతో నేర్పుతో వారు పనులు చేసేవారు. అందుకే లజ్నా సభ్యురాల్లు అధికముగా వారితో పనులు చేయుటకు ఉత్సాహంను ప్రదర్శించేవారు. ఇస్లామి విధానంను కూడ ఎంతగానో అనుసరించేవారు. సేవకులకు ఏదేని సమస్య ఏదురైనచో వెంటనే ఆ సమస్యను దూరం చేయుటకు ప్రయత్నించేవారు.

మా మరో సోదరి అమతుల్ ఖుద్దూస్ గారు ఇట్లు వ్రాసిరి. మానవుని ప్రయత్నంలో చిన్న పాటి లోటుపాటులు ఎలాగైన ఉండును. కాని వారికి మాత్రం ఖుర్ఆన్ మరియు హదీస్‌లతో ఎంతో అభిమానం ఉండేది. సత్కార్య గుణం వారి స్వభావంలో ఉన్నట్లే కనిపించును. మన సాంప్రదాయాలకు భిన్నముగా ఏదేని కార్యము జరిగినచో వారు వాటిని బహిరంగముగానే ఖండించేవారు.

అందరికన్న చిన్నదైనందున ఎంతో గారాభంగా పేరిగినది. అయినా కూడ ఎంతో వినయం, విధేయత కూడ కల్గి యుండిరి. అందరిని ఆప్యాయముగా పలకరించేవారు. మా పెద్ద సోదరి అమతు ర్రహూఫ్ గారిట్లు వ్రాసిరి. విభజన తరువాత మేము మిర్జా షరీఫ్ అహ్మద్ గారితో మాడల్ టౌన్ లాహెూర్‌లో ఉండగా, ఆ సమయంలోనే మిర్జా షరీఫ్ అహ్మద్ గారు అందరిని ఏకం చేసి వారికి ఖుర్ఆన్ మరియు హదీస్‌లు నేర్పించేవారు. వారి తరువాత వారి చిన్న కుమార్తే మరియు మా మేన అత్త అయినా అమతుల్ వహీద్ గారు కూడ అదే విధముగా పిల్లలందరికి పాఠలు నేర్పించు అలవాటును అలవర్చుకొనిరి. ఒక బాలుడికి ఉచ్చరణలో ఏదో సమస్య రావడంతో గంటల కొద్ది ఆ బాలుడికి అభ్యాసం చేయించుతే వారికి పఠణం నేర్పించిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు ఆ బాలుడికి ఎలాంటి ఉచ్చరణ సమస్య లేకుండెను. 10వ తరగతి తరువాత ఇంటర్ రబ్వాలో చదువినారు. తహాజ్జుద్ నమాజ్ తరువాత నుండి పాఠాలను చదువే వారు. నమాజ్‌ల పట్ల కూడ వారు చాలా శ్రద్ధ చూపేవారు.

మరల వారి కుమారుడు ఇలా వ్రాసెను. హజ్రత్ నాలుగ ఖలీఫా గారి మరణ వార్తను వినగానే మేమందరం నమాజ్ కోసం మస్జిద్‌కు వెళ్ళితిమి. మా తల్లి బాధతో నిస్సహాయ స్థితిలో ఉండిరి. మా పెద్ద వదిన తన బాధను అదుపు చేసుకోలేక ఒక్కసారిగా బోరుమని ఏడ్వడం ప్రారంభించగామా తల్లి గారు నిశబ్ధం పాటించుము. జమాఅత్‌పై ఇది పరీక్ష సమయం కావున దుఆలు చేయవలెన కాని రోదించకూడదని అడ్డుకొనిరి.

నమాజుల తరువాత నేను వీరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz